
# సినిమా

ఆర్.డి. రమేష్ చందర్



సుకుమార్ ఆరోజు న్యూస్ పేపర్ చూస్తున్నాడు. ఆదివారం, సెలవు రోజు. ఆనంద్ నగర్ కాలనీలో రూమ్ తీసుకుని ఒంటరిగా వుంటున్నాడు. రేడియో సిలోన్ నుండి సన్నగా హిందీపాట వినవస్తోంది. అంతలోనే సుకుమార్ వుండే ఇంటిలోనే ప్రక్కపోర్షన్‌లో అద్దెకుంటున్న సుబ్బారావ్ గారబ్బాయి మోహన్ వచ్చాడు.

"మాస్టారు! కాస్త పేపరిస్తారూ, సినిమా లేవున్నాయో చూసిచ్చేస్తాను" అంటూ చక్కా పట్టుకు పోయాడు.

"హాతోస్మి!— ఏం చొరవ పిల్లాడికి" అనుకున్నాడు.

పేపర్ కూడా లేకపోయేసరికి, రేడియోలో పాట వినిపించనట్టు అనిపించి కాస్త వాల్యూమ్ పెంచాడు. సుబ్బారావ్ గారు ఏజీస్ ఆఫీసులో యు. డి. సి. గా పని జేస్తున్నారు. యాభై పడిలో వున్నారు. ఆయనకు సంతానం రెండు ప్లస్‌లు, రెండు మైనస్‌లు.

"డామిట్! ఈ కాలంలో కూడా ప్లస్, మైనస్‌లు ఏవిటీ? అంతా ఒకటే!" అని వాదించే అభ్యుదయ రచయితలున్నారు.

'కట్నం' బ్రతికున్నంత కాలమూ— ఈ ప్లస్, మైనస్ నామాంతరాలూ చల్లగా వుంటాయి. నిజానికి కట్నం చిరంజీవి! ఆ మధ్య దేశంలోని యువత కట్నాలు తీసుకోమని శపథాలు, సంతకాలు చేసేసారు. ఈ శపథాలు, సంతకాలు ఎన్నికల ముందు నాయకుల వాగ్దానాల వంటివి.

ప్రక్కింటి వాటాలో వాగ్వాదం జరగడం వినిపించి రేడియో గొంతు పిసికాడు సుకుమార్. అది చచ్చి వూరుకుంది.

"బుద్ది లేకపోతే సరి— ఆ చెత్త సినిమా కెళ్తావా? హవ్వ, ఎంత ధైర్యంరా! ఇంట్లో చెప్పి అలాంటి సినిమాలకి వెళ్లేంత మొనగాడి వయ్యావన్నమాట. నేనైతే ఛస్తే అలాంటివాటికి పోను!" సుబ్బారావ్‌గారి పెద్దమ్మాయి గర్రు మంటోంది.

"అవును— ఏం దొంగతనం చేస్తున్నానా? నేను చేసేది నిర్భయంగాచెప్తాను" మోహన్ కంఠంలో నిజాయితీ, నిశ్చలత ధ్వనించింది సుకుమార్‌కి.

"వయస్సు వచ్చినవాళ్లం. నేనూ, మీ నాన్నే అలాంటి చిత్రాలకి వెళ్లం. నీకున్న తెగింపు నా బిడ్డల్లో ఎవరికీ లేదు నాయనా!" తల్లి అనసూయమ్మ మాటలు.

పెద్ద కొడుకు సూర్యం అరుస్తున్నాడు.

"ఇదంతా నాన్నగారి గారాబమే అలాంటి బూతు సినిమా కెళ్తానంటుంటే, కట్టేసి తన్నక యింకా మాటలంటున్నారా? మొన్నే సినిమా రిలీజైంది. ఇవాళే తయారౌతున్నాడు, నా ఫ్రెండొకడు చెప్పాడు. ఆ సినిమా అంతా సెక్సీ సీన్లూ, బూతు పాటలూ, మాటలూనట!" రాళ్ల వర్షం కురిసి వెలిసినట్టయింది.

రెండో కూతురు తన వంతు అందుకుంది.

"ఎనిమిదో క్లాసు చదవడమే పెద్ద ఘనకార్యం చేసేశా డనుకుంటున్నాడు. క్లాసులో ఫస్టు వస్తాడని నాన్నేమీ అనరు. ఛీఛీ! అలాంటి సినిమా పోస్టర్లు కేసైనా చూడను నేను!"

మోహన్ మౌనంగా వున్నట్టున్నాడు. అతని మాటలేవీ వినపడలేదు.

అంతలోనే న్యూస్ పేపర్ని పట్టుకొచ్చి యిచ్చేస్తూ—

"థాంక్స్ మాష్టారూ! వస్తామరి!" అని వెళ్లబోతున్న మోహన్ని పిలిచాడు సుకుమార్.

"అది సరేగాని, మీ అన్నయ్య..అలా..."

"ఆఁ ఆయనలా అనడం మామూలే మాస్టారు!" అంటూ తన మాటలైనా వినిపించుకోకుండా వెళ్లిపోయాడు.

సుకుమార్‌కి ఆశ్చర్యంగా వుంది — మోహన్ అన్నయ్య సూర్యం అంత పచ్చిగా అబద్దం ఆడడం! తాను ఆ సిన్మా చూడనట్టూను, ఎవరో స్నేహితుడు కథ చెప్తే విన్నాట్టూను. భలే తమాషాగా వుంది. సుకుమార్ తన కళ్లారా చూశాడు. మొన్న శుక్రవారం నాడే చిత్రం రిలీజైంది. ఆ సినిమా థియేటర్ ఎదురుగానే తాను పని జేస్తున్న ఆఫీసు. ఇంటర్వెల్‌లో సూర్యం హాలు నుండి బయటికి రావడం సిగరెట్టు త్రాగడం అంతా గమనిస్తూనే వున్నాడు! కాలేజీ ఎగ్గొట్టి సినిమా చూడటమేమిటబ్బా' అని వింత పడ్డాడు. సాయంత్రం ఇంటికొచ్చాక సూర్యంతో ఆ విషయం కదుపుదామనుకున్నాడు. కానీ మళ్లీ తన కెందుకని వూరుకున్నాడు.

ఇంత చర్చకు కారణభూతమైన ఆ సినిమాను చూశాడు మోహన్. ఆ రోజే సుకుమార్ కూడా అదే సినిమాకి వెళ్లాడు ఆట పూర్తయ్యాక ఇద్దరూ కలిసే

వచ్చారు ఇంటికి. చిత్రం పరమ బూతుగా వుంది. సకుటుంబంగా వెళ్తే సిగ్గుతో చచ్చిపోవాలి. అందుకేనేమో ఇలాంటి చిత్రాలకు కలిసి వెళ్లరు. ఒంటరిగా చూసి రసాస్వాదన చేసి వస్తారు.

మర్నాడు మ్యాట్నీ షోకి "ఛస్తే అలాంటి సిన్మా చూడనన్న" సుబ్బారావ్ గారి పెద్దమ్మాయి ఆ సినిమాకే వచ్చింది.

# సినిమా

రావడం ఒంటరిగా రాలేదు. ఎవరో బోయ్ ఫ్రెండ్‌తో సహా వచ్చింది. సుకుమార్ ఇది చూసి విస్తుబోయాడు.

ఇంకో సాయంత్రం.

"నేనూ, మంగాయమ్మగారు ప్రొద్దుట వెళిన ఆ పౌరాణిక చిత్రం ఎన్నిసార్లు చూసినా తనివితీరదురా!" అనిఅనసూయమ్మ మ్మగారు చెపుతుండడం విన్న సుకుమార్‌కి అసహ్యం వేసింది- ఆవిడ మాటలు. వాళ్లిద్దరూ ఆ సిన్మాహాల్లో దూరడం తాను సాక్షాత్తూ గమనించాడు.

కథ సాగదీయడం యిక వృథా యే అవుతుంది.

పోస్టర్సకేస్నైనా చూపులు పోనివ్వనన్న రెండో కూతురూ ఆ సినిమా చూసింది. ఏ కామెంట్ చెయ్యని సుబ్బారావ్‌గారూ ఆఖరిరోజున చూసారు. కాకపోతే ఎవరికీ తెలియదు- ఒకళ్లు చూసింది మరొకరికి కాని సుకుమార్‌కి తెలుసు అసలు పరిస్థితి.

ఆ వారం పదిరోజులూ అందరికీ చెప్పి సినిమాకి వెళ్ళిన మోహన్ని ఇంట్లో వాళ్లందరూ తిట్టిపోస్తూంటే, అసలు రహస్యమెరిగిన సుకుమార్ అతనిపై జాలిపడ్డం తప్ప ఏమీ చెయ్యలేకపోయాడు.

**Statement about ownership and other particulars about newspaper**

## ANDHRA SACHITRA VARA PATRIKA

**FORM IV (See Rule 8)**

1. Place of Publication : VIJAYAWADA
2. Periodicity of its Publication : WEEKLY
3. Printer's Name : Sri S. Nageswara Rao
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-600 004.
4. Publisher's Name : Sri S. Nageswara Rao
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-600 004.
5. Editor's Name : Sri S. Radhakrishna
   Whether citizen of India : Yes
   Address : 8-2-322, Banjara Hills, Hyderabad-500 034.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share holders – holding more than one percent of the total capital :
   1. Name : S. Radhakrishna,
      Address : 8-2-322, Banjara Hills, Hyderabad-500 034
   2. Name : S. Kamakshmma
      Address : 16, Luz Avenue, Mylapore, Madras-600 004
   3. Name : S. Nageswara Rao
      Address : 16, Luz Avenue, Mylapore, Madras-600 004
   4. Name : S. Rajeswari
      Address : 8-2-322, Banjara Hills, Hyderabad-500 034
   5. Name : S. Seshamma
      Address : 16, Luz Avenue, Mylapore, Madras-600 004
   6. Name : S. Sreeramamurty,
      Address : 14/15, Luz Church Road, Mylapore, Madras-600 004
   7. Name : Dr. P. S. N. Murthi,
      Address P. O. Yellamanchili, Vizag District.
   8. Name : S. Ramayamma,
      Address : 16, Luz Aveune, Mylapore, Madras-600 004
   9. Name : P. Satyanarayana,
      Address : C/o Allied Sales, 183/184, Rashtrapathi Road, Secunderabad.
   10. Name : D. Subba Rao
      Address : 8-2-322, Banjara Hills, Hyderabad-500 034

I, S. Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

1-3-1978.

**S. NAGESWARA RAO,**
Signature of Publisher.

## అపూర్వమైన వ్రాతప్రతి

ప్రాచీన తజిక్ నగరం ఉరా — ట్యూబే పురావస్తు భాండాగారంలో సోవియట్ పండితులు 13 వ శతాబ్దికి సంబంధించిన అపూర్వ వ్రాతప్రతిని కనుగొన్నారు. ఇది మధ్యయుగాలకు చెందిన ప్రముఖ ప్రాచ్య శాస్త్రవేత్త ఉబైదుల్లా అష్ - షారియా రాసినది. ఖగోళ రంగాన్ని నిర్దుష్టంగా నిశ్చయించడం అన్నది యీ గ్రంథం పేరు.

నక్షత్ర మండలి పటాన్ని కూర్చడానికీ, సౌరగ్రహ వ్యవస్థలో భూమిస్థానాన్ని నిర్ధారించడానికి యీ శాస్త్రవేత్త యీ గ్రంథంలో తొలి ప్రయత్నం చేశారు. ప్రముఖ ప్రాచ్య భావుకుడూ, ఖగోళ శాస్త్రవేత్త అయిన సమర్కండ్ పాలకుడు ఉలూగ్ బేగ్ కృషికి పూర్వమే ప్రాచ్యంలో ఖగోళ శాస్త్రాభివృద్ధిని గురించి యీ గ్రంథం కూలంకషంగా వర్ణిస్తుంది. ఈ గ్రంథం అంచులలో వ్రాసివున్న నోట్సును బట్టి యీ గ్రంథం 1447లో ఉలూగ్ బేగ్ గ్రంథాలయంలో వుంచబడిందనీ, యీ గ్రంథంలోని జటిలమైన ఖగోళ పట్టికలను చక్కదిద్ది, కాపీ చేసిన తొలివ్యక్తి ఆయనే నని తెలుస్తూ వుంది. (సో.వా.సం.)